## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.04-07-2015 శనివారము ఉదయం గం.10.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 29-06-2015.

సెక్రటరీ (FAC), విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/94 - ది.23-05-2015 శనివారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/95 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోని A Block నందు 1532 చ.గ. స్థలములో గల ఆఫీసర్స్ క్వార్టర్స్ నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము లేక నివాసయోగ్యముగా లేకపోవుట వలన సదరు క్వార్టర్సు స్థానములో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను, బిల్డ్ మరియు షేర్, PPP విధానములో నిర్మించు ప్రతిపాదన ది.1-10-2007వ తేది గల జి.ఓ.ఆర్.టి. నెం.1202 నందు ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. పై స్థలములో నిర్మించబడిన మొత్తము 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్సులో 50% నగరపాలక సంస్థకు మిగిలిన 50% బిల్డర్ స్వాధీనపరచుకొని విక్రయించుకొనే ప్రతిపాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది.

బిల్డర్ వాటా 15 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్స్ బిల్డర్‌చే విక్రయించబడినవి. సదరు మిగిలిన 15 ప్లాట్స్‌ను విజయవాడను రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన నేపథ్యములో వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చు నిమిత్తం సదరు ప్లాట్లును రిజర్వులో ఉంచడమైనది. సదరు ప్లాటులలో 3 బెడ్ రూం ప్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ప్లాటుకు రూ.12,000/-లు చొప్పున నెల అద్దె నిర్ణయించుట జరిగినది.

సదరు 15 ప్లాటులలో 3 ప్లాటులను ఈ దిగువ తెలిపిన వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చుట జరిగినది.

| వరుస నెం. | ప్లాటు నెం. | లీజుదారుని పేరు | స్వాధీనము చేసిన తేది. |
|---|---|---|---|
| 1 | 201 3 Bed Room | శ్రీ జి.ఏ. సూర్యనారాయణ, సెక్రటరి APCRDA కమీషనరు | 17-03-2015 |
| 2 | 204 3 Bed Room | కుమారి. జి. శ్రీజన అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ | 15-04-2015 |
| 3 | 305 3 Bed Room | శ్రీ పి. శ్రీధర్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి, APCRDA | 29-04-2015 |

కావున, లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ప్లాటులలో నగరపాలక సంస్థ వాటాకు చెందిన 15 ప్లాటులలో పైన తెలిపిన వారికి 3 ప్లాట్స్‌ను కేటాయించగా మిగిలిన 12 ప్లాట్స్‌ను వివిధ శాఖలకు చెందిన అధిపతులకు కేటాయించు నిమిత్తము రిజర్వ్‌లో ఉంచుటకు మరియు సదరు 15 ప్లాట్సుకు ఆఫీసు వారు నిర్ణయించిన నెల అద్దె లేదా సదరు అధిపతుల H.R.A. ను పరిగణనలోనికి తీసుకొని ఏది తక్కువ అయితే దానిని నెల అద్దెగా నిర్ణయించుటకు గాను స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-44842/2005)

3/96 - అజిత్‌సింగ్ నగర్ మరియు న్యూ రాజరాజేశ్వరి పేటలలో నిర్మించబడిన చేపల మార్కెట్ ఫ్లాట్ ఫారాలను అద్దెపై కేటాయించుటకుగాను ది.06-02-2014న టెండరులను ఆహ్వానిస్తూ, నోటిఫికేషన్ జారీచేయబడినది. సదరు నోటిఫికేషన్ ప్రకారము టెండరులలో పాల్గొనినవారు అసంబద్ధముగా అద్దె మొత్తమును ఆక్షన్ నందు పెంచిన మీదట, వారిని దళారులుగా గుర్తించి, నిజమైన వ్యాపారులకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశ్యముతో సదరు టెండరులను రద్దు చేయడమైనది. తదుపరి సదరు ఏరియాలో సర్వే జరిపి, 119 మంది కలిగిన ఒక జాబితాను తయారుచేసి, అప్పటి స్థాయీ సంఘము వారి ముందుంచగా, సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.59/1773, ది.31-05-2014 నందు సదరు జాబితాలో పేర్కొన్న వారి నుండి ధరఖాస్తులు స్వీకరించవలసినదిగాను మరియు ఫ్లాట్ ఫారం ఒక్కింటికి నెలకు రూ.500 లు అద్దెను నిర్ణయిస్తూ, కేటాయించబడిన వారి నుండి 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేయుటకు ఆమోదించియున్నారు.

సదరు విషయముపై తదుపరి చర్యలు పరిశీలనలో ఉండగా, సదరు గుర్తించబడిన జాబితాపై గౌరవ మేయరు గారి దృష్టికి వచ్చిన కొన్ని అభ్యర్ధనలు మరియు అభ్యంతరములను దృష్టిలో ఉంచుకొని, మరల ఒక పర్యాయము సదరు పై పేర్కొనిన జాబితా నందలి లబ్దిదారులను పున:పరిశీలించవలసినదిగా ఆదేశించిన మీదట, ది.31-10-2014న సర్వే జరిపి, వచ్చిన సూచనలు, అభ్యర్ధనలను పరిగణించిన మీదట, తయారుచేయబడిన జాబితాలను స్థాయి సంఘము వారు పరిశీలనార్ధము వుంచడమైనది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.224 ది.8-1-2015 నందు, ప్రకాష్ నగర్ చేపల మార్కెట్‌నకు చేపల విక్రయదారుల 45 మంది జాబితాను ఆమోదించినారు, న్యూ రాజరాజేశ్వరి పేట, అజిత్ సింగ్ నగర్ ఏరియాలలో గల చేపల విక్రయదారుల 83 మంది జాబితాను పరిశీలనార్ధము వాయిదా వేసినారు. సదరు రెండు ఏరియాలందు గల చేపల మార్కెట్‌ల నందు చేపల విక్రయ ప్లాట్‌ఫారములు, చేపలు శుభ్రపరచుటకు ఏర్పాటు చేయబడిన ప్లాట్‌ఫారములకు చేపల విక్రయదారుల 83 మంది జాబితా (జతపరచటమైనది) పరిశీలనార్ధము స్థాయి సంఘము వారికి సమర్పించమైనది.

ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ప్రక్కన గల చేపల మార్కెట్ నందు చేపల అమ్మకమునకు 32 ప్లాట్ ఫారములను, చేపలు శుభ్రపరచుటకు 10 ప్లాట్ ఫారములను చేపల విక్రయదారుల జాబితాను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.303 ది.13-3-2015 ద్వారా ఆమోదించిన మీదట లాటరీ పద్ధతి ద్వారా సదరు జాబితా నందలి 42 మందిని తీసుకొని ఆర్.సి.యన్3-108570/14 ది.16-2-15 ఉత్తర్వుల ద్వారా ప్లాట్‌ఫారములు కేటాయింపు చేయటమైనది.

ఇంకనూ న్యూ రాజరాజేశ్వరి పేట, అజిత్‌సింగ్ నగర్ Excel ప్లాంట్ ప్రక్కన గల చేపల మార్కెట్‌ల నందు ప్లాట్ ఫారములు, చేపలు శుభ్రపరచు ప్లాట్ ఫారములు కేటాయించవలసి వున్నది.

సదరు వివరములు ఈ క్రింది పట్టికలో ఉంచటమైనది.

| వ. నెం. | చేపల మార్కెట్ ఏరియా | మొత్తము ప్లాట్‌ఫారముల సంఖ్య | సంబంధిత ఏరియాలో గుర్తించబడిన వ్యాపారస్తుల సంఖ్య |
|---|---|---|---|
| 1 | న్యూ రాజరాజేశ్వరి పేట, తేజస్విని బార్ ప్రక్కన, న్యూ రాజరాజేశ్వరి పేట, విజయవాడ. | 45 చేపలు అమ్మకమునకు. 15 చేపలు శుభ్రపరుచుటకు. | 51 |
| | మరియు | మరియు | 83 |
| 2 | అజీత్‌సింగ్ నగర్, EXCEL ప్లాంట్ ప్రక్కన, అజీత్‌సింగ్ నగర్, విజయవాడ. | 24 చేపలు అమ్మకమునకు. 10 చేపలు శుభ్రపరుచుటకు. | 32 |

పై పట్టికలో పేర్కొనబడిన న్యూ రాజరాజేశ్వరి పేట మరియు అజీత్‌సింగ్ నగర్‌ల చేపల మార్కెట్‌ల నందలి ప్లాట్ ఫారములు మరియు చేపలు శుభ్రపరచు ప్లాట్‌ఫారములకు 83 మంది చేపల విక్రయదారుల జాబితాను పరిశీలనార్ధము, ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N3-108570/2014)

4/97 - విజయవాడ నగరపాలక సంస్థ యందు ఉన్న స్కూల్స్, పార్కులు, మున్సిపల్ ఆఫీసు బిల్డింగ్స్, స్టేడియమ్స్, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ మెయిన్‌టెనెన్సు కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పనితీరును పరిశీలించుటకు 15 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ అవుట్‌సోర్సింగ్ విధానములో టెండర్లు పిలిచి వినియోగించుటకు, టెండర్లు పిలుచుటకు అమోదము కొరకు సమర్పించగా, అందుపై S.C.R.No.9, తేది.04-04-2015 ప్రకారము స్థాయీ సంఘము వారు, కమీషనరు/సి.ఇ. గారిని విజయవాడ ITI మరియు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గార్లతో మాట్లాడి అప్రంటీస్ విద్యార్ధులతో చేయించుకొను విధముగా చర్యలు తీసుకొని స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా కోరియున్నారు.

స్థాయీ సంఘము వారి తీర్మానమును అనుసరించి గవర్నమెంటు ITI అప్రంటీసుల ప్రిన్సిపాల్ గారిని సంప్రదించుట జరిగినది.

ప్రభుత్వ ప్రాధమిక శిక్షణా శాఖ అప్రంటీసుల చట్టం 1961 ప్రకారము కమీషనర్ అఫ్ లేబర్, ఆంధ్రప్రదేశ్ వారి సర్క్యులర్ నెం.L1/7846/2012, తేది.08-01-2015 ను ఉటంకిస్తూ ఈ క్రింది విషయములు తెలియపరచినారు.

1. ప్రతి నెల, అప్రంటీసుకు రూ.8,470/-లలో 90% అనగా రూ.7623/-లు చెల్లించవలెను.
2. అప్రంటీసుల కాల పరిమితి ఒక సంవత్సరము.
3. శిక్షణా కాలము ముగిసిన పిదప మరల కొత్త వారిని తీసుకొవలెను, వీరిని కేవలం శిక్షణ పొందుటకు పంపుతున్నందున పూర్తి స్థాయి బాధ్యతలు అప్పచెప్పుటకు వీలుపడదు.
4. దీనితో గవర్నమెంటు ITI వారు ఇచ్చిన ప్రభుత్వ ఆర్డర్ కాపీ జతపరచడమైనది.

పైన ఉదహరించిన అంశములను మరియు నగరపాలక సంస్థ ఉన్నత అధికారులు వారి యొక్క సూచనలు మరియు సలహాలను తీసికొనుట జరిగినది, వారి అభిప్రాయము ప్రకారము నగరపాలక సంస్థకు గతములో ITI అప్రంటీసులను తీసికొనుట జరిగినది, వీరు తర్ఫీదు పొంది వెళ్ళి పోయినారు, వీరు కేవలం హెల్పర్లుగా మాత్రమే ఉపయోగపడినారు మరియు ప్రతి సంవత్సరము ఒక ప్రహసనము వలె నియామకము చేయలవలసి ఉండును, కావున అప్రంటీసుల విధానము ద్వారా మున్సిపల్ ఎలక్ట్రికల్ మెయిన్‌టెనెన్స్ కష్ట సాధ్యము అని తెలియపరుస్తూ ఈ సమాచారము స్థాయీ సంఘము వారికి తెలియపరుచుచూ 15 మంది కాంట్రాక్ట్ స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ 9 నెలలు కాలమునకు అనగా

ది.01-07-2015 నుండి 30-03-2016 వరకు అంచనాలు ఈ క్రింది విధముగా పొందుపరచబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-07-2015 to 30-03-2016 వరకు (275 రోజులు) | దినమునకు నిర్ణయించబడిన వేతనము | అంచనా మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | 15 మంది కాంట్రాక్ట్ స్కిల్డ్ ఎలక్ట్రిషియన్స్ | 4125 దినములు (15x275 = 4125) | రూ.435.00 | రూ.1794375.00 (4125 x 435) |
| | ESI @ 4.75% | | | రూ.85233.00 |
| | EPF @13.61 % | | | రూ.244214.00 |
| | ప్రొవిజన్ | | | రూ.1178.00 |
| | **మొత్తము** | | | **రూ.2125000.00** |

కావున పైన పేర్కొనబడిన విధంగా ది.01-07-2015 to 30-03-2016 వరకు 15 మంది కాంట్రాక్ట్ స్కిల్డ్ ఎలక్ట్రిషియన్స్‌కు వేతనాలు అంచనాలు తయారు చేయగా సూమారుగా రూ.21.25 లక్షలు వ్యయము అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి పొందుటకు అవుట్‌సోర్సింగ్ విధానములో టెండర్లు పిలిచి వినియోగించుటకు, టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుచడమైనది.
(Rc. E3- 113051/15)

5/98 - విజయవాడ నగరపాలక సంస్థ యందు గల ఎకౌంట్ సెక్షన్, యు.సి.డి. సెక్షన్, అడిట్ సెక్షన్, సిటిజన్ చార్టర్, టౌన్ ప్లానింగ్ సెక్షన్, సెన్‌సెస్ సెక్షన్, ఎడ్యుకేషన్ సెక్షన్, ఇంజనీరింగ్ సెక్షన్స్‌కు సంబంధించిన అన్ని సర్కిల్స్ మరియు వివిధ విభాగములలోని కంప్యూటర్ సెక్షన్స్‌లో కంప్యూటర్ డేటా ఎంట్రీ అపరేటర్స్ 49 మంది పనిచేయుచున్నారు. వారి కాల పరిమితి ది:31-05-2015తో ముగియుచున్నందున వీరిని కొనసాగించుటకు ది.01-07-2015 నుండి 31-03-2016 వరకు అనగా 9 నెలల కాలమునకు టెండర్లు పిలుచుటకు మరియు ప్రస్తుతం డేటా ఎంట్రీ అపరేటర్స్ సేవలు అవసరమైనందున వారి సేవలను ది.01-06-2015 నుండి ది.30-06-2015 వరకు ప్రస్తుత సప్లయర్ కృష్ణా జిల్లా సమైఖ్య ద్వారా వేతనం ఇచ్చుటకు స్థాయి సంఘము వారి అనుమతి కొరకు ఉంచడమైనది. అంచనాలను ఈ క్రింది విధముగా పొందుపరచబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-06-2015 నుండి 30-06-2015 వరకు | ఒక్కరికి నెల దినములకు నిర్ణయించబడిన వేతనము | అంచనా మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | డేటా ఎంట్రీ అపరేటర్స్ | 49 | 9500 | 4,65,500.00 |
| | ఇ.యస్.ఐ.@ 4.75% | | | 22,111.00 |
| | ఇ.పి.ఎఫ్.@ 13.61% | | | 63,355.00 |
| | ప్రొవిజన్ | | | 20,034.00 |
| | **మొత్తము** | | | **5,71,000.00** |

9 నెలల కాలమునకుగాను అనగా ది.01-07-2015 నుండి 31-03-2016 వరకు అంచనాలను ఈ క్రింది విధముగా పొందుపరచబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-07-2015 నుండి 31-03-2016 వరకు | ఒక్కరికి నెల దినములకు నిర్ణయించబడిన వేతనము | అంచనా మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | డేటా ఎంట్రీ అపరేటర్స్ | 49 x 9 నెలలు | 9500 | 41,89,500.00 |
| | ఇ.యస్.ఐ.@ 4.75% | | | 1,99,001.00 |
| | ఇ.పి.ఎఫ్.@ 13.61% | | | 5,70,191.00 |
| | ప్రొవిజన్ | | | 20,308.00 |
| | **మొత్తము** | | | **49,79,000.00** |

A) కావున పైన పేర్కొనబడిన విధముగా ది.01-06-2015 నుండి ది.30-06-2015 వరకు రూపాయలు **5,71,000.00** జిల్లా సమైఖ్య ద్వారా వేతనం ఇచ్చుటకు స్థాయి సంఘము వారి అనుమతి కొరకు ఉంచడమైనది

01-06-2015 నుండి 31-03-2016 వరకు విజయవాడ నగరపాలక సంస్థ యందు వివిధ విభాగాలలో డేటా ఎంట్రీ అపరేటర్ల వేతనాల అంచనాలు తయారు చేయగా సుమారుగా రూ.49.79 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీస్ నిర్వహణకు రూ.49.79 లక్షలు పరిపాలక అమోదము చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి అమోదం కొరకు సమర్పించడమైనది. (Rc.C6-37104 / 2006)

6/99 - ది.22-4-2015న శ్రీమతి షేక్ మీరాబి, కాంట్రాక్టరు ఆఫ్ మెస్సర్స్ శ్రీ షిర్డి సాయిబాబా డ్వాక్వా గ్రూపువారు తమ అర్జీనందు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటరు నందు నలుగురు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2010 నుండి సరఫరా చేయడం జరుగుచున్నదనియూ, ప్రతి సంవత్సరము సదరు కాంట్రాక్టు పీరియడ్ పొడిగించడం జరుగుచున్నదనియూ, ది.1-4-2014 నుండి 31-3-2015 వరకు పొడిగించిన కాంట్రాక్టు పూర్తి అయినందున తిరిగి మరియొక సంవత్సరము పాటు అనగా ది.1-4-2015 నుండి ది.31-3-2016 వరకు పొడిగించవలసినదిగా కోరియున్నారు.

సీనియర్ మెడికల్ ఆఫీసర్ వారి రిమార్కులు కోరగా ది.11-5-2015 నందు సదరు రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటరు నందు సదరు వర్కర్లు పనిచేయుచున్నారనియూ, వారి యొక్క సేవలు అత్యవసరమైనందున కేవలము యిద్దరి వర్కర్ల యొక్క కాలపరిమితిని మరియొక సంవత్సరము పాటు పొడిగించవచ్చునని తెలిపియున్నారు.

ప్రభుత్వము వారి మెమో నెం.10835/G2/2013, dt.19-12-2014 ప్రకారము రాష్ట్రములోని అన్ని మున్సిపల్ మరియు కార్పోరేషన్ యందు పనిచేయుచున్న ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు సిబ్బంది యొక్క వేతనములు రూ.6700/- నుండి రూ.8300/- వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసియున్నారు. సదరు ఉత్తర్వులను గౌరవనీయులైన కౌన్సిలు వారు వారి తీర్మానము నెం.781, dt.9-2-2015 నందు ఆమోదించుచూ అమలు చేయుటకు ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటరు నందు మెస్సర్స్ శ్రీ షిర్డీ సాయిబాబా డ్వాక్వా గ్రూపు వారు సరఫరా చేయుచున్న యిద్దరు కాంట్రాక్టు వర్కర్లను మరియొక సంవత్సరముపాటు అనగా ది.1-4-2015 నుండి ది.31-3-2016 వరకు కొనసాగించుటకుగాను మరియు వారికి ప్రభుత్వము వారి నియమ నిబంధనల ప్రకారము నెలకు రూ.8300/- చొప్పున చెల్లించుటకు అందులకు అగు వ్యయము రూ.2,35,800/- మంజూరు చేయవలసినదిగా సదరు వ్యయమును 2015-2016 సంవత్సరపు డ్వాక్వా వర్కర్ల వేతనముల పద్దు క్రింద రూ.38 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియూ, కావున కాంట్రాక్టు పొడిగింపు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F12-127906/2013)

7/100 - విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములో (3) మరియు రిఫరల్ ఆసుపత్రులు (2) 1.కొత్త పేట 2. రామరాజ్య నగర్ 3. రాజీవ్ నగర్ 4. రాణిగారి తోట మరియు 5. కృష్ణలంకలలో సేవలు అందించుటకుగాను ఈ క్రింద తెలిపిన 18 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిపై వేర్వేరు ఉత్తర్వుల నందు నియమించుట జరిగినది మరియు వీరిని ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము వారి అనుమతితో కొనసాగించుట జరుగుచున్నది.

| వ. నెం | హోదా | మొత్తం పని చేయు సిబ్బంది (గత స్థాయీ సంఘము వారు అమోదించిన వారు) | ప్రస్తుత్తం పనిచేయు సిబ్బంది |
|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* |
| 1 | వైద్యులు | 7 | 4 (3 Resigned) |
| 2 | డెంటిస్టులు | 2 | 2 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 3 | స్టాఫ్ నర్సులు | 3 | 3 |
| 4 | హెల్త్ అసిస్టెంట్లు | 2 | 2 |
| 5 | ల్యాబ్ టెక్నీషియన్ | 1 | 1 |
| 6 | థియేటర్ అసిస్టెంట్ | 1 | NIL (Died) |
| 7 | ఆయాలు | 2 | 2 |
| 8 | ల్యాబ్ అటెండెంట్లు | 4 | 4 |
| | Total | 22 Nos. | 18 Nos. |

చివరిసారిగా పై 18 మందికి ది.01.04.2014 నుండి ది.31.03.2015 తేది వరకు నెం.1711, ది.26.3.2014వ తేది గల స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము కాంట్రాక్ట్ కాలమును పొడిగించటమైనది.

ప్రస్తుతము పనిచేయుచున్న కాంట్రాక్ట్ సిబ్బంది 18 మంది యొక్క అవసరము ఉన్నందున వారి యొక్క కాంట్రాక్ట్ కాలమును ఒక సంవత్సరముపాటు (ప్రస్తుత ఆర్థిక సంవత్సరము వరకు) పాటు అనగా ది.01.4.2015 నుండి ది.31.03.2016 తేది వరకు పొడిగించుటకు, అందుకు సంవత్సరమునకు అగు వ్యయము రూ.20,00,000/-లను 2015-16 సంవత్సరము బడ్జెట్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన రూ.**1,00,00,000/-లు** ప్రొవిజన్ నుండి చెల్లించుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F1-160439/10)

8/101 - శ్రీ జి.పుల్లారావు, అసిస్టెంట్ ఇంజనీర్ వారు ది.06-01-2015న గల అర్జీనందు వారికి "Grade-II, Haemorrhoids" చికిత్స నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్స్, విజయవాడ నందు ది.08-12-2014 నుండి ది.09-12-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.17,520/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.233/MR/G6II/14, Dt.10-04-2015 నందు శ్రీ జి.పుల్లారావు, అసిస్టెంట్ ఇంజనీర్‌కు రూ.12,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.12,000/-లను (పన్నెండు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ జి.పుల్లారావు, అసిస్టెంట్ ఇంజనీర్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C4-100864/2015).

9/102 - శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారు ది.05-02-2015న గల అర్జీనందు తన కుమార్తె అయిన కుమారి పి.శ్రావణి చౌదరికి "MYOPIA RIGHT EYE" చికిత్స నిమిత్తము చైతన్య కంటి హాస్పిటల్, విజయవాడ నందు ది.18-01-2015 నుండి ది.19-01-2015 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్

చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.37,500/- రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.314/MR/G6II/15, Dt.01-05-2015 నందు శ్రీపి.రామతీర్థ, సూపరింటెండెంట్‌కు రూ.8,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,000/-లను (ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీపి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C1-104995/2015).

10/103 - శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్‌స్పెక్టరు వారు ది.06-02-2015న గల అర్జీనందు వారికి "Heart Disease"కు ఔట్ పేషెంట్‌గా ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.08-08-2014 నుండి ది.29-01-2015 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,372/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ నెం.Rc.235/MR/G6II/15, Dt.10-04-2015 నందు శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్‌స్పెక్టరుకు రూ.6,372/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ రిపోర్టు ద్వారా తెలియజేసిన మొత్తము రూ.6,372/-లను (ఆరు వేల మూడువందల డెబ్భైరెండు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి. శ్రీనివాసరావు, వర్కు ఇన్‌స్పెక్టరువారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C5-105333/2015).

11/104 - శ్రీమతి కె.సత్యవతి, ది.30-01-2015న గల అర్జీనందు తన భర్త గారైన శ్రీకె.సత్యనారాయణమూర్తి, మరణించిన వర్కు ఇన్‌స్పెక్టరు, గ్రేడ్-1 వారు అనారోగ్యము కారణము వలన ది:27-08-2014న హెల్ప్ హాస్పిటల్స్, విజయవాడ నందు ఇన్ పేషంటుగా చికిత్స పొందుతూ అదేరోజు మరణించినారనియూ వారి వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.26,610/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.236/MR/జి.6II/15, తేది.10-04-2015 నందు శ్రీమతి కె.సత్యవతికు తన భర్త గారైనకె.సత్యనారాయణమూర్తి, మరణించిన వర్కు ఇన్‌స్పెక్టరు, గ్రేడ్-1 వారి మెడికల్

ఖర్చుల క్రింద రూ.25,601/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.25,601/-లను (ఇరువదిఐదు వేల ఆరు వందల ఒక్క రూపాయి మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి కె.సత్యవతికు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-104069/2015)

12/105 - శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.20-08-14 నుండి 22-01-2015 వరకు "CAD Acute Inferior Wall Myocardial Infraction" ట్రీట్‌మెంటు నిమిత్తము "హార్టు కేర్ సెంటర్", విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,828/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి లేఖ ఆర్‌సి.నెం.260/MR/G6-II/15, తేది: 21-04-2015 నందు శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,778/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.ఓ.ఎమ్.ఎస్. నెం.74, హెచ్.ఎమ్ & F.W (K1) డిపార్టుమెంటు, ది.15-3-2005 ల ననుసరించి చెల్లిచవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,778/- లను (ఆరు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-106043/2014)

13/106 - శ్రీ పి.జయసూర్య, శానిటరీ సూపర్‌వైజరు గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("CATARACT OPERATION FOR LEFT EYE") వాసన్ ఐ కేర్ సెంటర్, విజయవాడ నందు ది.21-8-2014 నుండి ది.22-8-2014 వరకు చికిత్స పొందుట వలన రూ. 30,383/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు ఉత్తర్వులు Rc.No.316/MR/G6-II/2015, dt.1-5-2015, నందు G.O.Ms.No.74, dt.15-3-2015 & G.O.Ms.No.105, HM & FW(K1) Dept., dt. 9-4-2007 ప్రకారము మరియు G.O.Ms.No.397 HM & FW (K1) Dept., dt. 14-11-2008 ప్రకారము వారికి చెల్లించవలసిన మొత్తము రూ. 10,000/-లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.10,000/-లు శ్రీ పి.జయసూర్య, శానిటరీ సూపర్ వైజరు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-105511/15)

14/107 - శ్రీమతి పి. శ్రీమహాలక్ష్మి, పెన్షనరు గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("DCMP DM+HTN CHBTPI") ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.27-2-2014 నుండి ది.6-3-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.56,219/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారు ఉత్తర్వులు L.Dis.8923(1)/MA-B/2015, తేది. 19-4-2015 నందు G.O.Ms.No.74, dt.15-3-2015 & G.O.Ms.No.105, HM & FW(K1) Dept., dt. 9-4-2007 ప్రకారము మరియు G.O.Ms.No.397 HM & FW (K1) Dept., dt.14-11-2008 ప్రకారము వారికి చెల్లించవలసిన మొత్తము రూ.55,769/-లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.55,769/-లు శ్రీమతి పి.శ్రీమహాలక్ష్మి, పెన్షనరు PPO No.1511 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-112511/14)

15/108- ది.01-01-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీజె.నాగేంద్ర రావు, రిటైర్డ్ సూపరింటెండెంటుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ. నెం.MC / 004469 / S.P / P.2 / 2015-16, తేది.06-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.13,500/-ల చొప్పున ది.01-02-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.7,92,528/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.13,500/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:04-01-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:05-01-2022 నుండి నెలకు రూ.8,100/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ జె.నాగేంద్ర రావు, రిటైర్డ్ సూపరింటెండెంటుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-116002/2015)

16/109- ది.25-05-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీఆర్.శేషగిరిరావు, రిటైర్డ్ ఫౌంటైన్ క్లీనరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004476/S.P/P.2/2015-16, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.9,015/-ల చొప్పున ది.01-05-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.5,29,238/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.9,015/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:28-04-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:29-04-2020 నుండి నెలకు రూ.5,409/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీఆర్.శేషగిరిరావు, రిటైర్డ్ ఫౌంటైన్ క్లీనరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-110436/2015)

17/110- ది.30-06-2015వ తేదీన పదవీ విరమణ చేయుచున్న శ్రీబి.మరియన్న, రిటైర్డ్ గార్డినరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004474/S.P/P.2/2015-16, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.8,525/-ల చొప్పున ది.01-07-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.5,00,462/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.8,525/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:30-06-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:01-07-2020 నుండి నెలకు రూ.5,115/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ బి.మరియన్న, రిటైర్డ్ గార్డినరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-111854/2015)

18/111- ది.21-09-2014వ తేదీన మరణించిన యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరుకి వారి భార్య అయిన శ్రీమతి యన్.అంజమ్మ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004482/F.P/P.2/2014-15, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను మరియు మరణించిన యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరు వారి కుమారుడు అయిన శ్రీ యన్.వీరవెంకట రమణబాబుకు 2వ భాగమును రూ.1,55,306/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరు భార్య అయిన యన్.అంజమ్మకి 1వ భాగమునురూ.1,55,306/-లు ఒకే మొత్తము గాను,

2) మరణ పారితోషికమును లేటు యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరు వారి కుమారుడు అయిన శ్రీ యన్.వీరవెంకట రమణబాబుకు 2వ భాగమును రూ.1,55,306/-లనుఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.7,030/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.20-09-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:21-09-2021 నుండి నెలకు రూ.4,458/-లు చొప్పున శ్రీమతి యన్.అంజమ్మ, W/o లేటు యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరుకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి యన్.అంజమ్మ, W/o లేటు యన్.వీరవసంతరావు, ఫౌంటైన్ క్లీనరు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-161002/2014)

19/112 - ది.30-04-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ వి.జయరాముడు, రిటైర్డ్ రికార్డు అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/0045/S.P/P.2/2015-16, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.6,899/-ల చొప్పున ది.01-05-2015 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.4,04,985/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.6,899/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:30-04-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:01-05-2022 నుండి నెలకు రూ.4,710/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ వి.జయరాముడు, రిటైర్డ్ రికార్డు అసిస్టెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-114181/2015)

20/113- ది.25-05-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ బి.శివశంకర కుమార్, రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC /004472/ S.P/ P.2/ 2015-16, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.12,150/-ల చొప్పున ది.01-05-2015 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.7,13,279/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.12,150/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:27-04-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:28-04-2022 నుండి నెలకు రూ.7,290/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ బి.శివశంకర కుమార్, రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-112731/2015)

21/114- ది.01-04-2015వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ పి.సంపత్‌కుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC / 004467 / S.P / P.2 / 2015-16, తేది.06-05-2015 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.13,500/-ల చొప్పున ది.01-05-2015 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.7,92,528/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.13,500/-లను పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:18-04-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:19-04-2022 నుండి నెలకు రూ.8,100/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ పి.సంపత్ కుమార్, రిటైర్డ్ సూపరింటెండెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-114288/2015)

22/115 - ది.05-01-2015వ తేదీన మరణించిన కె.దుర్గారావు, వాచ్‌మెన్‌కి వారి భార్య అయిన శ్రీమతి కె.మరియమ్మ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004478/F.P/P.2/2014-15, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను, మరణించిన కె.దుర్గారావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీ కె.డానియేలూకు 2వ భాగమును రూ.1,30,428/-లను మరియు మరణించిన కె.దుర్గారావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన కె.భాగ్యరాజుకి 3వ భాగమును రూ.1,30,428/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు కె.దుర్గారావు, వాచ్‌మెన్ భార్య అయిన కె.మరియమ్మకి 1వ భాగమునురూ.1,30,429/-లు ఒకే మొత్తము గాను,

2) మరణ పారితోషికమును లేటు కె.దుర్గారావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీ కె.డానియేలూకు 2వ భాగమును రూ.1,30,428/-లనుఒకే మొత్తము గాను,

3) మరణ పారితోషికమును లేటు కె.దుర్గారావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీ కె.భాగ్యరాజుకి 3వ భాగమును రూ.1,30,428/-లనుఒకే మొత్తము గాను,

4) కుటుంబ పింఛను రూ.8,300/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.05-01-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:06-01-2022 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున శ్రీమతి కె.మరియమ్మ, W/o లేటు కె.దుర్గారావు, వాచ్‌మెన్‌కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి కె.మరియమ్మ, W/o లేటు కె.దుర్గారావు, వాచ్‌మెన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-113154/2015)

23/116- ది.26-02-2014వ తేదీన మరణించిన పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరుకి వారి భార్య అయిన శ్రీమతి పి.నాగవెంకటలక్ష్మి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004483/F.P/P.2/2014-15, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను, మరణించిన పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరు వారి కుమార్తె అయిన కుమారి పి.ఎస్.ఎస్.ఎస్.సాయిరమ్యకు 2వ భాగమును రూ.1,15,675/-లను మరియు మరణించిన పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరు వారి కుమార్తె అయిన కుమారి పి.తేజస్వికి 3వ భాగమును రూ.1,15,675/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరు భార్య అయిన శ్రీమతి పి.నాగవెంకటలక్ష్మికి 1వ భాగమునురూ.1,15,675/-లు ఒకే మొత్తము గాను,
2) మరణ పారితోషికమును లేటు పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరు కుమార్తె అయిన కుమారి పి.ఎస్.ఎస్.ఎస్.సాయిరమ్యకు 2వ భాగమును రూ.1,15,675/-లను ఒకే మొత్తము గాను,
3) మరణ పారితోషికమును లేటు పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరు వారి కుమార్తె అయిన కుమారి పి.తేజస్వికి 3వ భాగమును రూ.1,15,675/-లను ఒకే మొత్తము గాను,
4) కుటుంబ పింఛను రూ.8,075/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.26-02-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:27-02-2021 నుండి నెలకు రూ.4,845/-లు చొప్పున శ్రీమతి పి.నాగవెంకటలక్ష్మి, W/o లేటు పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరుకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి పి.నాగవెంకటలక్ష్మి, W/o లేటు పి.సత్యకుమార్, బిల్లుకలెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-104160/2015)

24/117 - శ్రీ బి.జయరాజు, రిటైర్డ్ ఆఫీసు సబార్డినేట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ S.A.No.328/P2/1016/2015-16, Dt.12-05-2015, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.2,45,230/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పించనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.6,235/-ల నుండి రూ.2,494/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.3,741/-లు చెల్లించబడును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ బి.జయరాజు, రిటైర్డ్ ఆఫీసు సబార్డినేట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-130863/2014).

25/118- శ్రీ బి.సత్యనారాయణ ప్రసాద్, రిటైర్డ్ బిల్లు కలెక్టర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ S.A.No.327/P2/1016/2015-16, Dt.12-05-2015, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.2,48,719/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.6,192/-ల నుండి రూ.2,476/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.3,716/-లు చెల్లించబడును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ బి.సత్యనారాయణ ప్రసాద్, రిటైర్డ్ బిల్లుకలెక్టర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-157663/2013).

26/119 - శ్రీ ఆర్.వెంకయ్య, రిటైర్డ్ వర్కు ఇన్స్పెక్టర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ S.A.No.330/P2/1016/2015-16, Dt.12-05-2015, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.4,75,138/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.11,825/-ల నుండి రూ.4,730/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.7,095/-లు చెల్లించబడును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ ఆర్.వెంకయ్య, రిటైర్డ్ వర్కు ఇన్స్పెక్టర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-154629/2013).

27/120 - శ్రీ జె.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ డ్రైవర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ S.A.No.329/P2/1016/2015-16, Dt.12-05-2015, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.3,93,370/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.9,790/-ల నుండి రూ.3,916/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.5,874/-లు చెల్లించబడును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ జె.వెంకటేశ్వరరావు, రిటైర్డ్ డ్రైవర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-121869/2014).

28/121 - శ్రీ వై.రాజేంద్రప్రసాద్, రిటైర్డు సూపరింటెండెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004471/P.2/2015-16, తేది.06-05-2015 నందు ఈ దిగువ తెల్పిన ప్రొవిజినల్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) ప్రొవిజినల్ పింఛను రూ.11,231/-ల చొప్పున ది.01-05-2013వతేది నుండి,

కావున సదరు ప్రొవిజినల్ పింఛను లాభములను శ్రీవై.రాజేంద్రప్రసాద్, రిటైర్డు సూపరింటెండెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-120451/2013)

29/122 - ది.05-09-2014వ తేదీన మరణించిన కె.మధుసూదనరావు, వాచ్‌మెన్‌కి వారి భార్య అయిన శ్రీమతి కె.ఉషారాణి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004470/F.P/P.2/2015-16, తేది.06-05-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను మరియు మరణించిన కె.మధుసూదనరావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీకె.నవీన్‌కు 2వ భాగమును రూ.1,44,495/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు కె.మధుసూదనరావు, వాచ్‌మెన్ భార్య అయిన శ్రీమతి కె.ఉషారాణికి 1వ భాగమును రూ.1,44,495/-లు ఒకే మొత్తము గాను,
2) మరణ పారితోషికమును లేటు కె.మధుసూదనరావు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీకె.నవీన్‌కు 2వ భాగమును రూ.1,44,495/-లను ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.7,220/- పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.30-06-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:01-07-2021 నుండి నెలకు రూ.4,332/-లు చొప్పున శ్రీమతి కె.ఉషారాణి, W/o లేటు కె.మధుసూదనరావు, వాచ్‌మెన్‌కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీమతి కె.ఉషారాణి, W/o లేటు కె.మధుసూదనరావు, వాచ్‌మెన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-105078/2015)

